తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : కలెక్టర్

జిల్లాలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

మహబూబాబాద్ రూరల్: కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న వెంకన్న

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 1: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 7 వరకు జిల్లాలో తల్లిపాల వారోత్సవాలను ప్రతి సెంటర్‌లో నిర్వహించాలని, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాలలో హరితమిత్ర అవార్డు గ్రహీత, వనప్రేమికుడు దైద వెంకన్న ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మొక్క అందించి పాఠశాలలో మొక్కలు నాటించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్‌శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లాలోని మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో టీచర్లు, సిబ్బంది, పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, చిన్నారులకు ముర్రుపాలు పట్టించాలన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 1: రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టిందని, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఆటోల ఉపాధి, ఫైనాన్స్‌లు కట్టలేక రాష్ట్రంలో అనేక మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో రూ.1000 కోట్లను ఆటో కార్మికుల కోసం కేటాయించాలన్నారు. నెలకు రూ.10వేలు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సైదులు, జానీ, శ్రీను, వీరస్వామి, ప్రశాంత్, నరేశ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఆటో కార్మిక సంఘం నాయకులు

ఒకరి అదృశ్యం

లక్ష్మణ్(ఫైల్)

నెల్లికుదురు, ఆగస్టు 1: వావిలాలలో ఒకరు అదృశ్యమయ్యారు. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన లక్ష్మణ్ నర్సింహులగూడెం క్రషర్‌మిల్లులో పని చేస్తూ, వావిలాలలో నివాసముంటున్నాడు. పుట్టుకతోనే మూగ, చెవుడు వైకల్యం ఉన్నది. గత నెల 31న బయటకు వెళ్లిన లక్ష్మణ్ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి బంధువు శివశంకర ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు 871265 6985, 87126 56986 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో టెలిగ్రాం శిక్షణ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 1: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు తెలంగాణ బీసీ స్టడీసర్కిల్ టెలిగ్రాం యాప్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన అభ్యర్థుల బీసీ స్టడీసర్కిల్ టెలిగ్రాం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సమాచారం కోసం 040-24071178 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పత్తి పంటల పరిశీలన

దంతాలపల్లి, ఆగస్టు 1 : మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో పత్తి పంటలను గురువారం ఏడీఏ శోభన్‌బాబు పరిశీలించారు. వర్షాలతో దెబ్బతిన్న పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సందీప్, రైతులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా అందించాలి

మరిపెడ, ఆగస్టు 1: కార్మికులకు తక్షణమే ప్రమాద బీమా అందేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు కోరారు. గురువారం అమృనాయక్ తండాలో జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొడ్డు వెంకన్న, దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, ఉప్పలయ్య, వీరస్వామి, వెంకన్న, యాదగిరి, మల్సూర్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

చిన్నగూడూరు, ఆగస్టు 1: జిల్లా కేంద్రం నుంచి గుండంరాజుపల్లి మీదుగా నర్సింహులపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినర్ పట్ల మధు కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శివప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సంజయ్, చందు, చరణ్, మహేశ్ పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్టు

తొర్రూరు, ఆగస్టు 1: బైక్ దొంగతనం కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీశ్ గురువారం తెలిపారు. అమ్మాపురం గ్రామానికి చెందిన బీ కృష్ణ తొర్రూరులో నివాసముంటున్నాడు. ఇంటి ఎదుట బైక్‌కు పార్క్ చేయగా, వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు కొడకండ్ల మండలం రేగుల గ్రామానికి చెందిన పీ సాయికృష్ణ బైక్‌ను దొగిలించినట్లు గుర్తించి, అరెస్టు చేసి బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

జీపీ సిబ్బందికి డ్రెస్‌కోడ్

గూడూరు, ఆగస్టు 1: మండలంలోని గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సిబ్బందికి గురువారం ఎంపీడీవో వీరాస్వామి ఆధ్వర్యంలో డ్రెస్‌కోడ్‌ను అందజేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన సమావేశంలో డ్రెస్‌కోడ్‌తో పాటు రెయిన్ కోట్స్‌ను ఎంపీడీవో, ఎంపీఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యదర్శి భీమా జీపీ కార్మికులకు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మహిళా ఎమ్మెల్యేలపై వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

పెద్దవంగర: వలిగొండ-తొర్రూరు రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న జడ్పీటీసీ జ్యోతిర్మయి, బీఆర్ఎస్ నేతలు

తొర్రూరు, ఆగస్టు 1: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిపై సీఎం చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు బస్టాండ్ ఎదుట వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణు లు బైఠాయించి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అనేక తప్పుడు కూతలతో ఇష్టమొచ్చినట్లు తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు నలమస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే అంకూస్, కల్లూరి కళావతి, మాడుగుల పుల్లమ్మ, గూగులోత్ శంకర్, మొగిలి మల్లేశ్, జైసింగ్, చకిలేల మనిరాజ్, రవి , జంపా, వెంకన్న, బీఆర్ఎస్వీ స్టేట్ సెక్రటరీ రాజేశ్‌నాయక్, బాలూనాయక్, స్వామినాయక్, కాలూనాయక్, కడెం యాకయ్య పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

గార్ల: సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండలంలోని 20 గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాలోత్ గిరి, కిరణ్, దేవేందర్, హరి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఉసురు ఊరికే పోదు : జడ్పీటీసీ జ్యోతిర్మయి

పెద్దవంగర: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారిపై పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. ఆడ బిడ్డలను ఏడిపిస్తే ఆ ఉసురు ఊరికేపోదని, తప్పకుండా తగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్యశర్మ, రజిత, వెంకన్న, సుధీర్‌కుమార్, హరీశ్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, పటేల్‌నాయక్, రవి, స్వామి, లక్ష్మయ్య, సీతారాంనాయక్, కృష్ణమూర్తి, మహేశ్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

సీడీఎండీ డైరెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జూలై 1: మానుకోట పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో అసెంబ్లీ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీడీఎండీ డైరెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, అండర్ బ్రిడ్జి ఏరియాలో ట్రాఫిక్ నియంత్రణకు నిధులు కేటాయించాలన్నారు. గతంలో మంజూరైన రైల్వే ఓవర్‌బ్రిడ్జి, నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. పట్టణంలో కుక్కలు, కోతుల బెడదను వెంటనే నివారించేలా చూడాలన్నారు. వారి వెంట వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎడ్ల వేణు పాల్గొన్నారు. అదేవిధం

నిధులు మంజూరు చేయాలని వినతి

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని హైదరాబాద్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్ల నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి కోసం నిధుల మంజూరయ్యేలా అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే కరెంట్ కష్టాలు..

గార్ల, ఆగస్టు 1: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, రైతులు కరెంట్ కష్టాలను చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి విమాల్ కుమార్‌జైన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కరెంట్ కష్టాలు మొదలయ్యాయన్నారు. నాయకులు గుండెబోయిన నాగమణి, జంపాల వెంకన్న, గుగులోత్ దేవా, వీర్యానాయక్, రాము పాల్గొన్నారు.

14న బోనాల పండుగ

తొర్రూరు, ఆగస్టు 1: 14న బోనాల పండుగ నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కమిషనర్ శాంతికుమార్, యాదగిరిచార్యుల సమక్షంలో 14న బుధవారం బోనాల పండుగను నిర్వహించుకోవాలన్నారు. అన్నారం రోడ్‌లో గోల్కొండ ముత్యాలమ్మ, అంబేద్కర్‌నగర్‌లోని ముత్యాలమ్మ దేవాలయాన్ని ఈ నెల14 వరకు ముస్తాబు చేస్తామన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సంగీత రవి, యమునాజంపా, సునీతాజైసింగ్, గజానంద్, రేవతీశంకర్, శంకర్, శంకర్, మాధవి అనిల్, కోఆప్షన్ సభ్యుడు కవితాశ్రీనివాస్ పాల్గొన్నారు.

బయ్యారం ఎంపీడీవో శ్రీనివాసరావు మృతి

శ్రీనివాసరావు(ఫైల్)

బయ్యారం, ఆగస్టు 1: బయ్యారం మండల పరిషత్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు గురువారం తెల్లవారుజామున ఆయన స్వగ్రామం భద్రాచలంలో మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నెల రోజులుగా సెలవుల్లో ఉన్నారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎంపీడీవో మృతిపై జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, సెక్రటరీల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్, ఏపీవో నరేశ్, సిబ్బంది సదానందం, గౌస్‌పాషా సంతాపం వ్యక్తం చేశారు.

పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

గార్ల: పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ సర్పంచ్ నునావత్ జ్యోతి అన్నారు. గురువారం పినిరెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి లలితకు బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్, నరసింహ, కొండల్‌రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సుద్దరేవు - కంబాలపల్లి మధ్య రహదారి పైకి చేరిన మశివాగు నీరు

రాకపోకలకు అంతరాయం

బయ్యారం, ఆగస్ట్ 1: మండలంలోని పందిపంపులవాగు, మసివాగు, వట్టివాగు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఏజెన్సీలోని గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. వట్టివాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో మొట్లతిమ్మాపురానికి రాకపోకలు నిలిచిపోయాయి. సుద్దరేవు కంబాలపల్లి మధ్యలోని మసివాగు ఉధృతికి బ్రిడ్జి పైకి నీరు చేరి సుమారు 20 గ్రామాల ప్రజలకు అసౌకర్యం ఏర్పడింది.

కోర్టు ఆదేశాలతోనే భూమి రిజిస్ట్రేషన్

పెద్దవంగర, ఆగస్టు 1 : కోర్టు ఆదేశాలతోనే రెవెన్యూ అధికారులు భూమి రిజిస్ట్రేషన్ చేశారని రైతు కాలేరు శ్రీశ్రీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పోచారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.98, 91లో 5.20 ఎకరాలు కాలేరు లక్ష్మమ్మ భూమిని 2005లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. సర్వే నంబర్ 98/1 లో 3.02 ఎకరాల భూమిని కేసీఆర్ ప్రభుత్వంలో కాలేరు సోమయ్య రెవెన్యూ అధికారులను తప్పు దోవ పట్టించి పాస్ పుస్తకం పొందడంతో కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలతో ధరణిలో మ్యుటేషన్ చేయడంతో రెవెన్యూ అధికారులు తన పేరు మీద భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు.

వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షుడు రామచంద్రు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 1: వడ్డెర కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఆదుకోవాలని వడ్డెర కుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంజ హనుమంతు అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెరులు అధికంగా అసంఘటిత రంగంలోనే పని చేస్తున్నారని, వారికి విద్య, వైద్యం, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలన్నారు. అనంతరం సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపంగి రామచంద్రు, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బత్తుల సారయ్య, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, వెంకటేశ్, కార్యదర్శిగా యాకయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

'రోడ్డును ఆక్రమించడం దారుణం'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 1: రోడ్డును ఆక్రమించడం దారుణమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోయినపల్లి లక్ష్మణరావు అన్నారు. గురువారం పట్టణంలోని వెంకటేశ్వర బజార్‌లో ఆక్రమణకు గురైన రోడ్డును కాలనీవాసులతో కలిసి సందర్శించి మాట్లాడారు. పట్టణంలోని కొందరు కావాలనే రోడ్లను ఆక్రమిస్తున్నారని, పక్కన గ్రీన్‌లాండ్ సైతం ఆక్రమించేందకు ప్రయత్నం చేస్తున్నారని సంబంధిత బాధితులు, మున్సిపల్ అధికారులు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బద్రయ్య, శ్రీనివాస్, చుక్కల నరేశ్, రమేశ్, సాయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

దంతాలపల్లి: విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ కవిత

దంతాలపల్లి, ఆగస్టు 1: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయిని రఘునందన్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పరామర్శించారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, సోమేశ్వర్, సురేశ్, రాము, వెంకన్నతదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

మరిపెడ: మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ మాచర్ల స్రవంతి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత ఆమె కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. స్రవంతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరాకు మారి, మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

బయ్యారం: ధర్నా చేస్తున్న ఎన్డీ మాస్‌లైన్ నాయకులు

బయ్యారం, ఆగస్టు 1: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, నాయకులు ధనంజయ, వెంకన్న, గుట్టయ్య, శ్రీను, యాదగిరి, జానీ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

తొర్రూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చింత నవీన్, గద్దల వెంకన్న, ఈదురి బిక్షం, భీమా, ఎం మణికంఠ పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి

గంగారం: ఆరు గ్యారెంటీలకు ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మండల నాయకుడు కుర్సం రంగయ్య డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. జోగ రామయ్య, సురేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి

కొత్తగూడ: లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లాద్యాల రాజు, కంగాల పాపన్న, కొమ్మన్న, శ్రీరాములు, వెంకటేశ్, రమేశ్, సారన్న, అప్పారావు, రాజు పాల్గొన్నారు.

అర్హులకు రుణమాఫీ చేయాలి

నర్సింహులపేట, ఆగస్టు 1: ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ యూత్ మండల మాజీ అధ్యక్షుడు బండి రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో పలువురు రైతులతో కలిసి తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ అని చెప్పిన ప్రభుత్వం, విడత వారీగా చేయడం తగదన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నర్సయ్య, వెంకన్న ఉన్నారు.

డీటీగా రవి బాధ్యతల స్వీకరణ

ఇనుగుర్తి, ఆగస్టు 1: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఆకుల రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహసీల్దార్ రవికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్‌ను కూడా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక

కేసముద్రం, ఆగస్టు 1: విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం మండల అధ్యక్షుడిగా ఆరేందుల ప్రభాకరచారిని ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని మద్దీరాట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో కమిటీని ఎన్నుకున్నార